నవంబరు 1, 2002

## స్థానిక పౌరులకు విదేశీ ద్రవ్యంలో ఖాతాలు తెరిచే సౌకర్యం

చెక్కు రూపేణ గాని, తమ వద్ద ఉంచుకొనేందుకు ప్రస్తుత నిబంధనలు అనుమతినిస్తున్నాయి. స్థానిక పౌరులు తమ వద్ద 2000 యుఎస్ డాలర్ల వరకూ నగదుగా కాని, ట్రావలెర్ చెక్కుల రూపంలో గాని ఉంచుకోవచ్చు. అయితే ఈ సొమ్ము-

1. విదేశీ పర్యటనలలో తాము చేసిన సేవలకు ప్రతిఫలం పొందిన సందర్భాల్లోనూ

2. దేశంలో పర్యటించే విదేశీయుడు లేదా ప్రవాస దేశీయుడైన వ్యక్తి తాను చట్టబద్ధంగా చేసిన చెల్లింపుల వల్ల పొందిన సొమ్ము.

3. విదేశాల్లో పర్యటన సందర్భంలో పొందిన గౌరవ వేతనం లేదా బహుమతుల రూపేణా పొందిన సొమ్ము.

4. విదేశీ పర్యటన సందర్భంగా అధీకృత డీలర్ బ్యాంకు ద్వారా పొందిన సొమ్ములో ఖర్చు కాని మొత్తం

కాని అయి ఉండాలి.

అయితే, ఇప్పుడు స్థానిక పౌరులు పై సందర్భాలలో

లభించిన విదేశీ ద్రవ్యాన్ని తమ అధీకృత డీలరు బ్యాంకు వద్ద తెరచిన రెసిడెంట్ ఫారిన్ కరెన్సీ (డొమెస్టిక్) ఖాతాలో జమ చేసుకోవచ్చు. ఈ మేరకు నిబంధనలను సరళీకృతం చేయడం జరిగింది.

ఇప్పటివరకూ అమలులో ఉన్న పద్ధతి ప్రకారం, స్థానిక పౌరులు 2000 డాలర్ల మించి విదేశీ ద్రవ్యాన్ని కలిగి ఉన్నట్లయితే దాన్ని విధిగా అధీకృత డీలర్లకు అప్పగించి తత్సమానమైన ఈ స్వదేశీ నగదును తీసుకోవాల్సి ఉండేది. ఇప్పుడు ప్రవేశపెట్టిన కొత్త విధానంలో, స్థానికులు పైవిధంగా సేకరించిన/మిగిలిన విదేశీ ద్రవ్యాన్ని తమ రెసిడెంట్ ఫారిన్ కరెన్సీ (డొమెస్టిక్) ఖాతాలో జమ చేసుకోవచ్చు. లేదా వాటిని తమ రూపీ ఖాతాలోనూ ఉంచుకోవచ్చు. ప్రస్తుతం ఉన్న 2000 డాలర్ల వరకూ విదేశీ ద్రవ్యాన్ని నగదుగా కాని, ట్రావెలర్ చెక్కుల రూపంలో గాని ఉంచుకొనే సౌకర్యానికి అదనంగా 'రెసిడెంట్ ఫారిన్ కరెన్సీ (డొమెస్టిక్) ఖాతా' కూడా స్థానిక పౌరులు కలిగి ఉండవచ్చు. రెసిడెంట్ ఫారిన్ కరెన్సీ (డొమెస్టిక్) ఖాతాలోని నిల్వలను విదేశీ ద్రవ్య మారక నిబంధనలు అనుమతించిన కారణాల కొరకు, అనగా పర్యటన, వైద్య ఖర్చులు, 5000 డాలర్ల వరకూ బహుమతులు, ఇంటర్నెట్ ద్వారా పుస్తకాల కొనుగోలు, విదేశాల్లో విద్యాభ్యాసం వంటి అవసరాల కోసం స్థానికపౌరులు వాడుకోవచ్చు.

పైన పేర్కొన్న పద్ధతుల్లో మాత్రమే విదేశ ద్రవ్యాన్ని సేకరించినంత వరకూ, ఈ ఖాతాల్లోని నిల్వలపై ఎటువంటి గరిష్ట పరిమితి ఉండదు. ఈ ఖాతా, చెక్కు సౌకర్యం గల కరెంటు ఎకౌంటు వలె ఉంటుంది.

ప్రస్తుతం ఉన్న విదేశీ ద్రవ్య మారక నిబంధనలను సవరిస్తూ, నోటిఫికేషన్‌ను విడిగా జారీ చేయడం జరుగుతుంది. నోటిఫికేషన్ విడుదల అయ్యేలోపు, రిజర్వు బ్యాంకు ప్రాంతీయ కార్యాలయాలు ఈ ఖాతాను తెరవడానికి అనుమతులు మంజూరు చేయవచ్చు.

ఈ సౌకర్యం అమలులో కలిగిన అనుభవాలను పురస్కరించుకొని ఒక సంవత్సరం తరువాత దీన్ని సమీక్షించి, అవసరమైన మేరకు సవరణలు గాని, మరింత సరళతరం చేయడం గాని జరుగుతుంది.

పి.వి. సదానందన్

మేనేజరు

పత్రికా ప్రకటన 2002-2003/462